# DU Students selected for National Integrity Camp

తేది:05.02.2020

కర్ణాటక రాష్ట్రం కువెంపు విశ్వవిద్యాలయంలో వారం రోజుల పాటు జరిగే నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపు ఉత్సవాల్లో పాల్గొనేందుకు ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి పది మంది విద్యార్థులను ఎంపిక చేశారు. బుధవారం వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్లు వర్సిటీ నూతన అకడమిక్ భవనంలో విద్యార్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. 5 మంది విద్యార్థినీలు, 5 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన వారు ఫిబ్రవరి 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు వారం రోజుల పాటు నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపు ఉత్సవాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ద్రవిడ వర్సిటీ తరపున వివిధ విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శనలు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోనాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధలు శుభాకాంక్షలు తెలిపారు. వర్సిటీ తరపున అత్యుత్తమ ప్రదర్శనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.కేశవమూర్తి, డా.శ్రీప్రియ, డా.మెర్సీజ్యోతి, డా.వి.గోపాల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





